
మన దేశం
MANADESHAM
Educational Services Pvt. Ltd.
India's Largest & Leading
Educational Consultancy
7219 059 513
9121 222 333
www.manadesham.com

# MISSION

To Plan, Promote and Coordinate Health, Agriculture, Management and Technical Education in our Country.

# VISION

To be one of the largest and most trusted organizations helping young people build careers through advice on education options, products, and services.

# CORE VALUES

Transparency
Reliability
Accountability
Integrity
Passion
Teamwork



Awarded as a premier esteemed and highly professional consultancy by AP Samachar & TS Samachar

Rated as No.1 Educational Consultancy for Agri Allied Courses in South India by South Headlines.

Got 5 Star rating consecutively for the 4th time from Stars.in

**MANADESHAM**
Educational Services Pvt. Ltd.



**ప్రియమైన విద్యార్థులారా ...!**

**ఇంటర్‌మీడియట్ తరువాత మీరు తీసుకునే నిర్ణయం మీ బంగారు భవిష్యత్తుకు పునాది.**

ఇంటర్ తరువాత గవర్నమెంటు మరియు ప్రైవేటు రంగాలలో అత్యధికంగా ఉద్యోగ అవకాశాలు ఉన్న కోర్సులలో **B.Sc Agriculture, B.Sc Horticulture, B.Sc Fisheries** ముఖ్యమైనవి. అగ్రికల్చర్ అనేది మన దేశ ఆర్థిక అభివృద్ధిలో ఒక కీలక పాత్ర పోషిస్తుందనేది మనందరికి తెలిసిన విషయమే. దాదాపు 60% భారత దేశ జనాభా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉంది. పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలు తీర్చేందుకు మనం ఇప్పుడు ఆధునిక వ్యవసాయ పద్ధతులు (**Modern Agricultural Techniques**) అవలంభిస్తున్నాము కనుక **Agriculture Trained Professionals** కి మంచి డిమాండు అనేది ఏర్పడింది.

వ్యవసాయంలో సాంకేతికంగా గణనీయ మార్పులు వచ్చాయి. దుక్కి దున్నడం దగ్గర నుంచి పంట నూర్పిళ్ళు, మార్కెటింగ్, ప్రాసెసింగ్ వరకు అడుగడుగున టెక్నాలజీ ప్రవేశించింది. తద్వారా ఈ రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకునే నిపుణుల అవసరం క్రమంగా పెరుగుతుంది. ఫలితంగా పలు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కాలేజీలు వెలసి వినూత్న కోర్సులను ప్రవేశపెట్టి పరిశోధనలకు పెద్ద పీఠ వేస్తున్నాయి. అలాగే పంటలు వేయడం, వాటిని సంరక్షించడం, నూర్పిళ్ళు (హార్వెస్టింగ్), మార్కెటింగ్, స్టోరేజింగ్, ప్రాసెసింగ్, రీ మార్కెటింగ్ వంటి అనేక కార్యకలాపాలు దీనితో ముడిపడి ఉంటాయి. వ్యవసాయంపై ఆధారపడి కొనసాగే ఈ కార్యకలాపాలను వ్యవసాయ అనుబంధ రంగాలు (**Agriculture Allied Sectors**) అంటారు. వీటికి కావలసిన ముడి పదార్థాలన్ని వ్యవసాయం నుంచే వస్తాయి. ఈ నేపథ్యంలో యువతకు కెరీర్ ఆప్షన్‌గా ఉన్న వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ కోర్సుల వివరాలతో పాటు ఉద్యోగ అవకాశాలు, ప్రవేశ పరీక్షలు మొదలగు అంశాలపై విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఈ **Brochure** ద్వారా విలువైన సమాచారం లభిస్తుంది.

## B.Sc Agriculture కోర్సు వివరాలు:

**B.Sc Agriculture అనేది 4 సంవత్సరముల గ్రాడ్యుయేషన్ కోర్సు (ప్రొఫెషనల్ కోర్సు). ఈ నాలుగు సంవత్సరముల కోర్సులో Modern Agriculture Techniques, Modern Scientific Equipments, Land Surveying, Soil Science, Seed Technology, Horticulture, Plant Breeding, Usage of Chemicals, Water Resource Management, Animal & Poultry Management మొదలగు అంశాల మీద విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. 4 సంవత్సరములలో 8 సెమిస్టర్లు ఉంటాయి. మొదటి 6 సెమిస్టర్లలో 60% Theoretical Subjects మరియు 40% Practicals ఉంటాయి. 7వ సెమిస్టర్‌లో Rural Agricultural work Experience (RAWE) programme ద్వారా విద్యార్థులకి కేటాయించిన గ్రామములో అక్కడి రైతులకు demonstration ఇస్తూ ఫీల్డ్‌వర్క్ చేయవలసి ఉంటుంది. అలాగే 8వ సెమిస్టర్‌లో Agriculture Experimental Learning Programme (AEL) ద్వారా Laboratory & Field work చేయవలసి ఉంటుంది. విద్యార్థులు కోర్సు చివరి సంవత్సరములో పూర్తిగా ప్రాక్టికల్స్ చేయటం వలన వ్యవసాయ రంగంలో అధునాతన మెలకువలు అలవడుతాయి. ఈ నాలుగు సంవత్సరముల కోర్సులో Theoreticals తో పాటు Practicals కి సమాన ప్రాముఖ్యత ఉన్నందున, మంచి Infrastructure కలిగి ఉన్న కళాశాలను విద్యార్థులు ఎన్నుకోవటం చాలా అవసరం.**

## ICAR అంటే ఏమిటి?

**The Indian Council of Agricultural Research (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్) ని షార్ట్ ఫాంలో ICAR (ఐకార్) అని అంటారు. ICAR అనేది మన దేశంలోని వ్యవసాయ విద్య మరియు పరిశోధనని సమన్వయం చేస్తూ Department of Agricultural Research & Education (DARE) రైతు సంక్షేమ మరియు వ్యవసాయ మంత్రిత్వశాఖ (Ministry of Agriculture) కు నివేదికను అందిస్తుంది. 74 వ్యవసాయ విశ్వవిద్యాలయాలతో ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ వ్యవసాయ వ్యవస్థలలో ఒకటిగా గుర్తింపు సంపాదించుకొంది. మన దేశంలోని The National Agricultural Research & Education System (NARES) ప్రతి సంవత్సరం దాదాపు 15,000 గ్రాడ్యుయేట్లు, 11,000 పోస్టు గ్రాడ్యుయేట్లు మరియు 2,500 డాక్టరేట్లకు వ్యవసాయ అనుబంధ కోర్సులలో శిక్షణ పొందే అవకాశం కల్పిస్తుంది.**

**(గమనిక: ICAR మన దేశంలోని ఏ ఒక్క University లేదా College కి Affiliation లేదా Recognization ఇవ్వదు. కేవలం Accreditation ని మాత్రమే ఇస్తుంది. Accreditation అనేది నాణ్యత హామి యొక్క బ్యాడ్జిగా మాత్రమే పని చేస్తుంది.)**

## B.Sc Agriculture కోర్సు తప్పనిసరిగా ICAR Accreditation పొందిన యూనివర్సిటీ లేదా యూనివర్సిటీ అనుసంధాన కాలేజీలలో మాత్రమే చదవాలా ?

B.Sc Agriculture కోర్సు అనగానే అందరి మనస్సులో ఏర్పడే సందేహాలు - ICAR గుర్తింపు పొందిన యూనివర్సిటీ లేదా యూనివర్సిటీ అనుసంధాన కాలేజీలలో చదివితేనే గవర్నమెంట్ జాబులకు అర్హత ఉంటుందా? అలాగే ICAR గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిగ్రీ పొందితేనే సర్టిఫికెట్ చెల్లుబాటు అవుతుందా? అనే సందేహాలు ఉంటాయి.

మన తెలుగు రాష్ట్రాలలో గవర్నమెంటు జాబులకు దేనికైనను ICAR అక్రిడిటేషన్ ఉన్న యూనివర్సిటీ లేదా యూనివర్సిటీ అనుసంధాన కాలేజీల నందు చదివి డిగ్రీ పొందిన విద్యార్థులకు మాత్రమే అవకాశం కలదు.

(**గమనిక :** యూ.జి.సి. (UGC) గుర్తింపు పొంది ICAR Accreditation లేని యూనివర్సిటీలో చదివిన విద్యార్థులు కూడా గవర్నమెంటు జాబులకు అర్హులని జి.ఓ.నెం. 64 ఆంధ్రప్రదేశ్‌లో మనుగడలో ఉండేది. అయితే ICAR Accreditation పొందిన University ల నుండి డిగ్రీ పొందిన విద్యార్థులు ఈ జీ.ఓ.నెం. 64 ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నిరసన తెలియజేయడంతో సెప్టెంబర్ 2017 వ సంవత్సరంలో జీ.ఓ.నెం. 64 ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం B.Sc Agriculture ICAR Accreditation పొందిన University నందు చదివి డిగ్రీ సంపాదించిన విద్యార్థులు మాత్రమే అగ్రికల్చర్ సంబంధిత గవర్నమెంట్ జాబులకు అర్హులు అనే విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. కావున ICAR గుర్తింపు పొందిన యూనివర్సిటీలలో లేదా యూనివర్సిటీ అనుసంధాన కాలేజీలలో చదివి డిగ్రీ పొందిన విద్యార్థులు మాత్రమే గవర్నమెంట్ జాబులకు అర్హులు.)

B.Sc Agriculture కోర్సునందు శిక్షణ ఇచ్చే యూనివర్సిటీకి యూ.జి.సి. గుర్తింపు ఉంటే సరిపోతుంది. యూ.జి.సి. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నందు విద్యార్థులు కోర్సు పూర్తి చేసి డిగ్రీ పొందితే ఆ సర్టిఫికెట్ చెల్లుబాటు అవుతుంది. అగ్రికల్చర్ సంబంధిత (A.O, A.E.O, F.O, A.R.O, A.D.O) మొదలగు జాబులకు అర్హత లేనప్పటికి గ్రూప్స్, సివిల్స్, బ్యాంకింగ్ సెక్టార్‌లాంటి ఉద్యోగాలకు అర్హులే. ఎందుకంటే యు.జి.సి. గుర్తింపు పొందిన యూనివర్సిటీకి ICAR అక్రిడిటేషన్ ఉంటేనే శిక్షణ ఇవ్వాలనే నిబంధన అంటూ ఏమీ లేదు. ICAR అక్రిడిటేషన్ అనేది స్వచ్ఛందంగా ఉంటుంది మరియు AICTE, VCI, MCI, PCI మొదలగు వాటిలాగా తప్పని సరి కాదు అని స్వయంగా ICAR సంస్థ వివరణ ఇచ్చింది. ఈ అంశాన్ని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ICAR అధికారిక వెబ్‌సైట్ నందు వీక్షించవచ్చు.

(**గమనిక :** పై అంశాన్ని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు దృష్టిలో పెట్టుకొని యూనివర్సిటీ లేదా కాలేజీలను ఎంచుకోవలసిందిగా కోరుతున్నాము.)

## ICAR Accreditation పొందిన ప్రైవేటు యూనివర్సిటీలు మరియు కాలేజీలు ఎక్కడ ఉన్నాయి?

ICAR Accreditation పొందిన గవర్నమెంటు యూనివర్సిటీలు మరియు అనుసంధాన కాలేజీలు దాదాపు ప్రతి రాష్ట్రంలో ఉన్నాయి. అయితే మనదేశంలో ప్రస్తుతం 10 ప్రైవేటు యూనివర్సిటీలతో పాటు 3 ప్రైవేటు కాలేజీలు మాత్రమే ICAR Accreditation పొందాయి. వీటితోపాటు ICAR Accreditation పొందిన యూనివర్సిటీ అనుసంధాన ప్రైవేటు కాలేజీలు 3 రాష్ట్రాలలో (మహారాష్ట్ర-74 కాలేజీలు, తమిళనాడు - 25 కాలేజీలు మరియు ఆంధ్రప్రదేశ్-6 కాలేజీలు) మాత్రమే ఉన్నాయి.

(**గమనిక :** ఈ 3 రాష్ట్రాలు కాకుండా ఇతర ఏ రాష్ట్రాలలో ICAR Accreditation పొందిన యూనివర్సిటీ అనుసంధాన ప్రైవేటు కాలేజీలు లేవు. మహారాష్ట్ర, తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్‌లలోని ICAR Accreditation పొందిన యూనివర్సిటీ అనుసంధాన ప్రైవేటు కాలేజీల వివరాలు మా Official Website (www.manadesham.com) నందు చూడవచ్చు.

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్రలోని ప్రైవేటు కాలేజీలలో చదివే విద్యార్థులు ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌లోని 6 ప్రైవేటు కాలేజీలు కూడా ఆచార్య N.G. రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ అనుసంధాన కాలేజీలు. వీటిలో ఏ కాలేజీకి కూడా స్వయంగా ICAR Accreditation లేదు. అయితే ఈ 6 ప్రైవేటు కాలేజీలలో చదివిన విద్యార్థులకు డిగ్రీని ఆచార్య N.G. రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ (ANGRAU) అవార్డు చేస్తుంది కనుక విద్యార్థులు మన తెలుగు రాష్ట్రాలలోని ప్రతి గవర్నమెంటు జాబుకు అర్హులవుతారు. అదే విధంగా మహారాష్ట్ర మరియు తమిళనాడులోని ICAR Accreditation పొందిన యూనివర్సిటీ అనుసంధాన ప్రైవేటు కాలేజీలలో చదివినా కూడా విద్యార్థులకు ICAR Accreditation పొందిన యూనివర్సిటీల నుండే డిగ్రీ వస్తుంది కనుక మన తెలుగు రాష్ట్రాలలోని ప్రతి గవర్నమెంటు జాబుకు అర్హులవుతారు.

**హెచ్చరిక :** కొత్తగా కొన్ని ప్రైవేట్ యూనివర్సిటీలకు ICAR Accreditation వచ్చిందనే అంశము మనందరికీ తెలిసిందే. ICAR, ప్రైవేట్ యూనివర్సిటీలకు కేవలం 5 సంవత్సరములు మాత్రమే Accreditation ఇస్తుంది. 5 సంవత్సరాల తరువాత Accreditation అనేది పొడిగించబడుతుందో లేదో అనే విషయాన్ని ఖచ్చితంగా చెప్పలేము. ప్రైవేటు యూనివర్సిటీలకు ICAR Accreditation అనేది శాశ్వతము కాదు. మహారాష్ట్ర, తమిళనాడులోని Private Affiliated కాలేజీలలో చదివే విద్యార్థులకు ఆయా కాలేజీల సంబంధిత గవర్నమెంటు యూనివర్సిటీల నుండి డిగ్రీ వస్తుంది. గవర్నమెంటు యూనివర్సిటీలు ఇచ్చే డిగ్రీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉంటుంది అనే విషయాన్ని కూడా విద్యార్థులు దృష్టిలో పెట్టుకోవాలి.

MANADESHAM
Educational Services Pvt. Ltd.



## ఒక యూనివర్సిటీకి ICAR గుర్తింపు ఉందా లేదా అనేది తెలుసుకోవడం ఎలా?

B.Sc Agriculture కోర్సు నందు అడ్మిషన్ పొందే ముందు విద్యార్థులు మీరు ఎంచుకున్న యూనివర్సిటీకి UGC మరియు ICAR గుర్తింపు వివరాలు పరిశీలించుకోవాల్సిన అవసరం ఉంది. కొందరు యూనివర్సిటీ Representatives తాము ప్రమోట్ చేసే యూనివర్సిటీకి ICAR గుర్తింపు వస్తుందని, లేదా వచ్చిందని, ఇంకొందరు ICAR act ఉందని, మరికొందరు ICAR Collaboration ఉందని రకరకాలుగా చెబుతూ ఉంటారు. కొత్తగా కన్సల్టెన్సీ రంగంలోకి వచ్చిన కొంత మందికి విద్యారంగంపైన అవగాహన లేదు. ఏదో రకముగా ఎన్ని అవాస్తవాలు అయిన చెప్పి అడ్మిషన్ చేయాలి అనే ఆలోచనతో ఉంటారు. దీని వలన విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఏది వాస్తవం, ఏది అవాస్తవం అనేది తెలుసుకోవటానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ఒక యూనివర్సిటీకి ICAR గుర్తింపు ఉందా లేదా అనేది ICAR official website ద్వారా చాలా సులభంగా తెలుసుకోవచ్చు. ICAR అఫీషియల్ వెబ్‌సైట్ నందు ICAR Accredited Central Agricultural Universities, Deemed Universities మరియు State Agricultural Universities యొక్క వివరాలు క్లుప్తంగా పొందుపర్చి ఉన్నాయి. (ICAR Official Website : www.icar.org.in)

(**గమనిక :** మీరు ఎంచుకున్న యూనివర్సిటీకి ICAR గుర్తింపు ఉందా లేదా అనేది పైన ఇచ్చిన website ద్వారా తెలుసుకోగలరు. ICAR గుర్తింపు పొందిన యూనివర్సిటీల వివరాలు Agricultural Universities Tab కింద పొందుపర్చబడ్డాయి. అలాగే మా మనదేశం అఫీషియల్ వెబ్‌సైట్ www.manadesham.com ద్వారా కూడా తెలుసుకోవచ్చు).

## ICAR గుర్తింపు లేని యూనివర్సిటీలలో B.Sc. Agriculture పూర్తి చేసిన విద్యార్థులు M.Sc Agriculture ICAR గుర్తింపు పొందిన యూనివర్సిటీలలో చదవచ్చా?

ICAR గుర్తింపు లేని యూనివర్సిటీలలో B.Sc. Agriculture కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు ICAR నిర్వహించే AIEEA-PG ప్రవేశ పరీక్ష ద్వారా M.Sc. Agriculture చదివేందుకు అనర్హులుగా ICAR విడుదల చేసిన AIEEA-PG - 2019, 20, 21 నోటిఫికేషన్ల నందు ప్రకటించబడినది. కేవలం ICAR గుర్తింపు పొందిన యూనివర్సిటీల నందు B.Sc Agriculture కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు మాత్రమే ICAR గుర్తింపు పొందిన కాలేజీలలో M.Sc/P.G ( AIEEA-PG ప్రవేశ పరీక్ష ద్వారా) చదివే అవకాశం కలదు. ఈ అంశాన్ని విద్యార్థులు ICAR విడుదల చేసిన AIEEA-PG - 2019, 20, 21 నోటిఫికేషన్‌లలో డౌన్లోడ్ చేసుకొని తెలుసుకోవచ్చు.

## ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ లోని కాలేజీలలో Admission Procedure ఏవిధంగా ఉంటుంది?

Admission Procedure ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుంది. ముందుగా తెలంగాణ తీసుకుంటే TS-EAMCET లో వచ్చిన మెరిట్ ర్యాంక్ ఆధారంగా 85% సీట్లు కౌన్సిలింగ్ ద్వారా మరో 15% సీట్లు ICAR నిర్వహించే AIEEA-UG ప్రవేశ పరీక్షలో వచ్చిన మెరిట్ ర్యాంక్ ఆధారంగా Admission కేటాయించబడుతుంది.

(**గమనిక:** తెలంగాణలో కేవలం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (PJTSAU) అనుసంధాన Government కాలేజీలు మాత్రమే ఉన్నాయి).


ఆంధ్రప్రదేశ్‌లో ఆచార్య ఎన్.జి. రంగా అగ్రికల్చరల్ (ANGRAU) యూనివర్సిటీ అనుసంధాన గవర్నమెంటు కాలేజీలతో పాటు ప్రైవేటు కాలేజీలు కూడా ఉన్నాయి. గవర్నమెంటు కాలేజీలలో AP-EAPCET లో వచ్చిన మెరిట్ ర్యాంక్ ఆధారంగా 85% సీట్లు కౌన్సిలింగ్ ద్వారా మరో 15% సీట్లు ICAR నిర్వహించే AIEEA-UG ప్రవేశ పరీక్షలో వచ్చిన మెరిట్ ర్యాంక్ ఆధారంగా అడ్మిషన్ కేటాయించబడుతుంది. ప్రైవేటు కాలేజీలలో 65% సీట్లు AP-EAPCET లో వచ్చిన ర్యాంకు ఆధారంగా మరో 35% సీట్లు AP-EAPCET లో Qualify అయిన విద్యార్థులు Management Quota ద్వారా అడ్మిషన్ పొందవచ్చును.

(**గమనిక:** అన్‌రిజర్వ్‌డ్ (నాన్ లోకల్ 15%) కోటాలో AU, SVU, OU/NL ప్రాంత విద్యార్థులు AP-EAPCET /TS EAMCET మెరిట్ ర్యాంక్ ఆధారంగా పోటీపడవచ్చు.)

## తమిళనాడులోని ప్రైవేటు కాలేజీలలో Admission Procedure ఏ విధంగా ఉంటుంది?

తమిళనాడులోని ప్రైవేటు కాలేజీలలో అడ్మిషన్ కొరకు విద్యార్థులు తమిళనాడు అగ్రికల్చరల్ యూనివర్సిటీకి (TNAU) ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మాత్రమే తమిళనాడులోని ప్రైవేటు కాలేజీలలో అడ్మిషన్ పొందే అవకాశం ఉంటుంది. తమిళనాడులో కేవలం 25 ప్రైవేటు కాలేజీలు ఉన్నాయి. 65% సీట్లు మెరిట్ ర్యాంకు ఆధారంగా (కేవలం తమిళనాడు విద్యార్థులకు మాత్రమే) మరో 35% TNAU కి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు Management Quota ద్వారా ఏ రాష్ట్రంవారైనా అడ్మిషన్ పొందవచ్చు. మంచి Infrastructure, Faculty, Hostels కలిగి ఉన్న కాలేజీలు కావడంతో కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల నుండి విద్యార్థులు మొదటగా తమిళనాడు కాలేజీలలో అడ్మిషన్ కొరకు ప్రాధాన్యత ఇస్తారు. తమిళనాడులోని Non Minority Colleges లో 35% Management Quota సీట్స్ ఉంటాయి. అలాగే Minority Colleges లో 50% Management Quota సీట్స్ ఉంటాయి.

(**గమనిక:** Application Process లో ఒక్కో సారి కొన్ని మార్పులు జరుగుతుంటాయి. విద్యార్థులు నోటిఫికేషన్ ఆధారంగా ఇచ్చిన స్పెసిఫైడ్ టైమ్ (గడువులోగా) TNAU కి Apply చేసుకోవాల్సి ఉంటుంది. TNAU కి Apply చేసుకోని విద్యార్థులు ఎంత డబ్బు ఖర్చుపెట్టినా మేనేజ్‌మెంట్ కోటాకి అర్హులుకారు అనే విషయాన్ని తెలుసుకోవాలి. తమిళనాడులోని ప్రైవేటు అగ్రికల్చరల్ కాలేజీలలో అడ్మిషన్ కొరకు విద్యార్థులు ఈ Broucher లో ఇచ్చిన ఫోన్ నెంబర్లకు కాల్ చేసి లేదా మా ఆఫీసులకు వచ్చి వివరాలు తెలుసుకోవచ్చు).



MANADESHAM
Educational Services Pvt. Ltd.

## మహారాష్ట్రలోని ప్రైవేటు కాలేజీలలో Admission Procedure ఏ విధంగా ఉంటుంది?

మహారాష్ట్రలోని ప్రైవేటు కాలేజీలలో అడ్మిషన్ కొరకు STATE COMMON ENTRANCE TEST CELL, Maharashtra State కి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మహారాష్ట్రలో BSC Agriculture Admission కొరకు BiPC, Diploma Agriculture తో పాటు MPC చదివిన విద్యార్థులకు కూడా CET కి దరఖాస్తు చేసుకునే అవకాశం కలదు. ఇంటర్‌మీడియేట్‌లో BiPc చదివిన విద్యార్థులు MHT-CET లేదా NEET ప్రవేశ పరీక్షలలో ఏదో ఒకటి వ్రాసిన విద్యార్థులకు మాత్రమే CET కి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. అలాగే MPC చదివిన విద్యార్థులు MHT-CET లేదా JEE ప్రవేశ పరీక్షలో ఏదో ఒకటి వ్రాసిన విద్యార్థులకు మాత్రమే CET కి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. CET కి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సమయంలో విద్యార్థులు వారి యొక్క వివరాలతో పాటు డాక్యుమెంట్స్ (Photo, Signature, Educational & Other Weightage Certificates) upload చేయవలసి ఉంటుంది. Upload చేసిన వివరాలు మరియు డాక్యుమెంట్స్‌ని CET approve చేసిందా లేదా hold/reject చేసిందా అనేది విద్యార్థులు monitor చేసుకోవలసి ఉంటుంది. ఒక వేళ అప్లికేషన్ hold లో ఉన్నట్లయితే grievance (correction) కొరకు ఇచ్చిన specified dates లో విద్యార్థులు మళ్ళీ సరిచేసుకోవచ్చు. చివరగా CET అప్లికేషన్ ని approve చేసినప్పుడు మాత్రమే విద్యార్థులు Management Quota లో అడ్మిషన్ పొందే అవకాశం ఉంటుంది. మహారాష్ట్రలో 80% సీట్లు కౌన్సిలింగ్ ద్వారా (కేవలం మహారాష్ట్ర విద్యార్థులకు మాత్రమే) మరో 20% సీట్లు CET కి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు Management Quota/Otherstate Quota ద్వారా అడ్మిషన్ పొందవచ్చును.

(**గమనిక:** పైన తెలిపిన ప్రక్రియలో ఒక్కోసారి కొన్ని మార్పులు జరుగుతుంటాయి. CET Notification, Application Process గురించి విద్యార్థులు మా ఆఫీసు ఫోన్ నెంబర్లకు కాల్ చేసి కావలసిన సమాచారాన్ని పొందగలరు.)

## తమిళనాడు మరియు మహారాష్ట్రలో B.Sc Agriculture చదివిన విద్యార్థులకు మన తెలుగు రాష్ట్రాలలో గవర్నమెంట్ ఉద్యోగాలకు అర్హత ఉంటుందా?

విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు ఇతర రాష్ట్రాలలో B.Sc Agriculture చదివితే మన రాష్ట్రంలో గవర్నమెంట్ జాబులకు అర్హత ఉంటుందా అనే సందేహము ఉంటుంది. అయితే మహారాష్ట్ర మరియు తమిళనాడులోని ICAR గుర్తింపు పొందిన యూనివర్సిటీ లేదా అనుసంధాన కాలేజీలలో B.Sc Agriculture కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు మన తెలుగు రాష్ట్రాలలో గవర్నమెంటు జాబులకు ఎటువంటి సందేహం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చు.



## ఇతర రాష్ట్రాలలో ఆహార అలవాట్లు మరియు వాతావరణం :

విద్యార్థులు ఒక అంశము గమనించాలి. ఇల్లు వదిలి ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వెళితే చాలా మార్పులు ఉంటాయి. ప్రధానంగా ఆహార మరియు వాతావరణ విషయములలో తేడా ఉంటుంది. సాధారణంగా ఏ రాష్ట్రంలో ప్రజలకు ఆయా రాష్ట్ర ఆహార అలవాట్లు ఉంటాయి. మన రాష్ట్రంలో ప్రజలు ఇతర రాష్ట్ర ఆహారానికి అలవాటు పడటం కష్టం. అలాగే ఇతర రాష్ట్ర ప్రజలు మన రాష్ట్ర ఆహారానికి అలవాటు పడలేరు. కాబట్టి విద్యార్థులు ఆహార విషయంలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు మా సంస్థ ద్వారా కొన్ని కాలేజీలలో తెలుగు రాష్ట్రాల విద్యార్థుల కొరకు ఆంధ్రభోజన సదుపాయం ఏర్పాటు చేశాము. **B.Sc Agriculture** (ప్రభుత్వ మరియు ప్రైవేటు) కాలేజీలు చాలా వరకు గ్రామీణ ప్రాంతాలలో స్థాపించబడి ఉన్నవి. కావున గ్రామీణ వాతావరణములో ఉండి విద్యార్థులు **B.Sc Agriculture Course** పూర్తి చేయవలసి ఉంటుంది. వాతావరణం తేడా ఉంటుంది. మనం వెళ్ళింది చదువు నిమిత్తం అని భావించి ఇతర అంశాలకు **Secondary Importance** ఇవ్వాలి. ఈ అంశమును విద్యార్థులు మరియు తల్లిదండ్రులు గమనించవలసి ఉంటుంది.

## భాషా ప్రభావము :

ఏ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న ఆయా రాష్ట్ర ప్రాంతీయ భాషలో విద్యాబోధన కొంత మేరకు ఉంటుంది. ఎందుకనగా ప్రతి కళాశాలలో ఎక్కువ శాతం విద్యార్థినీ విద్యార్థులు ఆ రాష్ట్రానికి చెందిన వారుంటారు. అందులో కొంతమంది విద్యార్థులు ఇంటర్ మీడియట్ వరకు వారి ప్రాంతీయ భాషలో విద్యని అభ్యసించి వస్తారు. కావున ఎక్కువ శాతం విద్యార్థులకు అర్థం కావాలంటే తప్పని సరిగా వారి ప్రాంతీయ భాషలో బోధించవలసిన ఆవశ్యకత కొంతైనా ఉంటుంది. అలాంటి పరిస్థితులలో మన తెలుగు విద్యార్థులు అక్కడి బోధన ప్రక్రియకు అలవాటు పడటానికి కొంత సమయం పడుతుంది. అయినప్పటికి ఇంటర్ వరకు ఇంగ్లీషు మీడియంలో విద్యను అభ్యసించి వస్తారు కావున మన విద్యార్థులు సులభంగా అర్థం చేసుకుంటారు. ఇంతకు ముందు తెలిపిన విధంగా ఎక్కువ ప్రాక్టికల్స్‌కి ప్రాముఖ్యత ఉన్న కోర్సు కావడంతో భాషాపరంగా సమస్యలు ఉన్నా మన విద్యార్థులు విజయవంతంగా నాలుగు సంవత్సరాల కోర్సు పూర్తి చేసి **B.Sc Agriculture** డిగ్రీని పొందుతున్నారు.

(**గమనిక:** మహారాష్ట్ర మరియు తమిళనాడులోని చాలా కాలేజీలలో కొంతవరకు విద్యార్థులు భాషా పరంగా సమస్యలు ఎదుర్కొంటారు. కావున భాషా పరంగా సమస్యలు లేని కాలేజీని విద్యార్థులు ఎంచుకోవలసి ఉంటుంది.)

**హెచ్చరిక :** కొంతమంది కన్సల్టెన్సీ వారు కొత్తగా **ICAR Accrediation** పొందిన యూనివర్సిటీలు మరియు కళాశాలలో విద్యార్థులను చేర్పించేందుకు విద్యార్థులు మరియు తల్లిదండ్రులను **Convince** చేస్తుంటారు. తక్కువ **Fee** ఉంటుందని, మన తెలుగు రాష్ట్రాలకు దగ్గరగా ఉంటుందని, **Engineering, Pharmacy** మొదలగు కోర్సుల కొరకు **University** నందు కట్టిన **Buildings** మరియు **Infrastructure** చూసి విద్యార్థులు మరియు తల్లిదండ్రులు **Attract** అయ్యి **Admission** తీసుకొని చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. అటువంటి అబద్ధాల మాటలకు **Attract** కావద్దు అని కోరుతున్నాము. అబద్దాలు చెప్పి విద్యార్థులను మరియు తల్లిదండ్రులను **Convince** చేయడము చాలా సులభము. చెప్పిన అబద్ధాలు ఆచరణలో అమలు చేయటం చాలా కష్టము. తల్లిదండ్రులు తమ పిల్లలు అక్కడికి వెళ్ళిన తరువాత ఇబ్బంది వచ్చినప్పుడు బాధపడుతున్నారు. ఇలా ప్రతి సంవత్సరము వందలాది విద్యార్థులు **Unprofessional Consultants** చెప్పే అబద్దాల మాటలకు **Attract** అయ్యి **Admission** తీసుకొని బాధపడిన సందర్భాలు చాలానే ఉన్నాయి. తల్లిదండ్రులను మరియు విద్యార్థులను మేము కోరేది ఒక్కటే. మంచి పేరు, అనుభవం, **Ethics, Professionalism** ఉన్న **Consultancy** ద్వారా మాత్రమే మీరు **Admission** తీసుకోగలరు. వాస్తవాన్ని అంచనా వేసే ప్రయత్నాలు చేయగలరు.

## ఉన్నత విద్యావకాశాలు (Higher Education) :

4 సంవత్సరముల B.Sc Agriculture Course పూర్తి అయిన తరువాత విద్యార్థులు M.Sc / P.G. / Masters మనదేశంలోని ICAR Accreditation పొందిన University లేదా University అనుసంధాన కాలేజీలతో పాటు విదేశాలలో కూడా చదువుకునే అవకాశం కలదు. ప్రస్తుతం మనదేశంలో ఎక్కువగా ICAR Accreditation పొందిన Government Universities మరియు Government Colleges మాత్రమే M.Sc/P.G. (M.Sc in Agronomy, Horticulture, Soil Science, Seed Technology, Plant Pathology, Entomology, Genetics & Plant Breeding etc.,) కోర్సుల నందు శిక్షణ అందిస్తున్నాయి. కొత్తగా కొన్ని Private Universityలలో ICAR Accreditationతో M.Sc/P.G. సీట్లు (కొన్ని Specilizations మాత్రమే) అందుబాటులో ఉన్నాయి. AICTE Approved Business Schools, 100% Placement Assurance తో, PGDM in Agriculture Business Management (ABM) కోర్సును అందిస్తున్నాయి.

(**గమనిక :**

1) B.Sc Agriculture ICAR Accreditation పొందిన University నుండి డిగ్రీ పొందిన విద్యార్థులు మాత్రమే ICAR Accreditation పొందిన Government University లలో M.Sc చదివేందుకు అర్హులు.

2) B.Sc Agriculture ICAR Accreditation లేని University లలో చదివిన విద్యార్థులు M.Sc Agriculture (Any Specilization) ICAR Accreditation పొందిన University లలో చదివితే ప్రతి Government Job కు అర్హులు అవుతామనే ఆలోచనతో ఉంటారు. అయితే విద్యార్థులు గమనించవలసిన అంశం ఏమిటంటే Agriculture Officer (A.O) లాంటి Government Post లకు B.Sc. Agriculture అర్హత ఉంటే సరిపోతుంది. M.Sc Agriculture ICAR Accreditation పొందిన University నుండి ఉన్నప్పటికి B.Sc Agriculture ICAR Accreditation పొందిన University నుండి లేనప్పుడు విద్యార్థులు Government job కు అర్హులు కారు అనే అంశాన్ని గుర్తుపెట్టుకోగలరు.)



## B.Sc Agriculture పూర్తి అయిన తరువాత ఉద్యోగ అవకాశాలు

**B.Sc. Agriculture పూర్తి చేసిన తరువాత విద్యార్థులకు గవర్నమెంటు లేదా ప్రైవేటు రంగాలలో అనేక ఉద్యోగ అవకాశాలు కలవు. Government Sector లలో Agriculture Officer (A.O), Agriculture Extension Officer (A.E.O), Agriculture Development Officer (A.D.O), Field Officer, Field Assistant వంటి ముఖ్యమైన ఉద్యోగాలతో పాటు Seed Companies, Food Processing Units, Fertilizers & Pesticides company లలో ఉద్యోగాలు లభిస్తాయి. అలాగే ప్రైవేట్ కంపెనీలలో ఎన్నో రకాల ఉద్యోగ అవకాశాలు కలవు.**

## ఒక కళాశాలను ఎంచుకొనేటప్పుడు విద్యార్థులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?

**BSc Agriculture** చదవవలసింది మీరు అయిన, మేము చదువుతున్నాము అని భావించి, అన్ని అంశములు ఆలోచించి, మంచి కాలేజీలు ఎన్ను కోని, విద్యార్థులకు సలహా ఇస్తున్నాము. మాకు లభించిన అనుభవముతో మంచి కాలేజీలు పరిశీలించి విద్యార్థులకు **Admission Guidance** అందిస్తున్నాము. చాలా మంది విద్యార్థులు మరియు తల్లిదండ్రులు వారి గ్రామంలో లేదా వారికి తెలసిన దగ్గర గ్రామంలోని విద్యార్థులు చదివే కాలేజీలలో బాగుందని ఆ విద్యార్థులు తోడుగా ఉంటారని ఆసించి పూర్తిగా వివరాలు సేకరించకుండానే చేర్పిస్తుంటారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఒకటి గుర్తించాలి. కొంతమంది ఏజెంట్లు మరియు **Consultants** విద్యార్థులకు డబ్బు ఆశ చూపించి, వారి చేత మాట్లాడించి, అడ్మిషన్లు చేసేవారు  చాలా మందే ఉన్నారు. ఇంటి ప్రక్కన ఉన్నవారి మాటలు విని చేర్పించి నష్టపోయిన విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఎంతో మంది ఉన్నారు. మనస్ఫూర్తిగా మంచి సలహా ఇచ్చే తల్లిదండ్రులు కూడా అక్కడక్కడ ఉన్నారు. విద్యారంగము వ్యాపార రంగమైనది.

భారతదేశంలో ఎన్నో కాలేజీలు ఉన్నాయి. మీ గ్రామంలో లేదా మీ దగ్గర గ్రామాలలో చదివే విద్యార్థులకు  వారు చదువుతున్న కాలేజీ లేదా కొన్ని కాలేజీల గురించి మాత్రమే తెలసి ఉంటుంది. వారికి **Comparative Knowledge** ఉండదు. కేవలం అనుభవం ఉన్న కన్సల్టెంట్స్‌కు  మాత్రమే  దాదాపు ప్రతి కాలేజీలలో ఉన్న **Faculty, Infrastructure** మరియు ఇతర వసతుల గురించి అవగాహన ఉంటుంది అనే విషయాన్ని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు గ్రహించాలి. తప్పని సరిగా అనుభవము ఉన్న కన్సల్టెంట్స్‌ని కలిసి అన్ని విషయాలు చర్చించుకొని నిర్ణయము తీసుకోవడం వలన విద్యార్థికి ఏ కాలేజీ **Better** అనేది తెలుసుకోవచ్చు. అలాగే ప్రతి విద్యార్థి ఈ క్రింద జాగ్రత్తలు తీసుకోవాలి.

- ☛ మీరు ఒక కళాశాలను ఎంచుకునే ముందు ఆ కళాశాలకు **ICAR Accreditation** ఉందో లేదో తెలుసుకోవాలి. దానిని నిర్ధారించుకోవడానికి కళాశాల లేదా **ICAR** యొక్క  **Official Website** ద్వారా తెలుసుకోగలరు. మనం ఎంచుకున్న కళాశాల ఏ విశ్వవిద్యాలయానికి సంబంధించినదో సరిచూసుకోవాలి.
- ☛ కళాశాల యొక్క స్థితిగతులు మరియు వ్యవసాయ భూములు సరిగ్గా విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయో లేదో తెలుసుకోవాలి. కళాశాలలో విద్యా ప్రమాణాలు సరిగ్గా పాటిస్తున్నారా, దానితో పాటు విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు మధ్య **Interaction** సరిగ్గా ఉందో లేదో తెలుసుకోవాలి.
- ☛ ఆ కళాశాల యొక్క వాతావరణ పరిస్థితులు మనం చదివే వ్యవసాయ విద్యకి అనుకూలంగా ఉన్నాయో లేవో తెలుసుకోవాలి.
- ☛ మీరు చేరిన కళాశాలలో చదువు పూర్తి అయిన తరువాత ఉద్యోగ అవకాశాలు ఎంతవరకు కలిపిస్తున్నారో మరియు కళాశాలను

ఏ సంస్థ ప్రోత్సహిస్తుందో మరియు ఇతర సంస్థలు ఏవైన మన కళాశాలను సంప్రదించి ఉద్యోగ అవకాశాలను కలిపిస్తున్నారో లేదో చూసుకోవాలి.

☛ Consultants లేదా ఇరుగు పొరుగు వారి సలహా మేరకు ఎక్కువ ఫీజు ఉన్న కాలేజీలు కాకుండా, మన ఆర్థిక పరిస్థితికి అనుకూలమైన ఫీజులున్న కాలేజీలు ఎన్నుకోవాలి. తల్లిదండ్రులకు ఆర్థికముగా బరువు కాకూడదు. ఇబ్బంది పడకూడదు.

☛ వాస్తవాలు తెలియని ఎంతో మంది పెద్దలు, ఇరుగు పొరుగు వారు అనేక విషయాలు చెబుతూ ఉంటారు. మనముండే సమాజములో వాస్తవాలు తెలియని పెద్దలు, చాలా మంది వాస్తవాలు తెలిసిన వారికన్నా ఎక్కువ ఉపన్యాసాలు ఇస్తుంటారు. దయ చేసి నమ్మవద్దు, అవగాహన లేనివారు సైతం అనుభవమున్న సంస్థకన్న ఎక్కువ చెబుతూంటారు. వారు చెప్పే విషయాలు వాస్తవాలు అని భావించి నిర్ణయము తీసుకోవద్దు.

**హెచ్చరిక :** ప్రతి సంవత్సరం వందలాది విద్యార్థులు Unprofessional Agents లేదా Consultant ల చేతిలో మోసపోతూ ఉంటారు. దయ చేసి Admission తీసుకునే ముందు ఆ Consultant లేదా Agent Authorised Admission Partner అవునా కాదా అని తెలుసుకోవలెను. ఎన్నో సందర్భాలలో డబ్బు కట్టి Admission Confirm అవ్వకపోవడం College లేదా University Fees ఉన్నదానికంటే తక్కువ చెప్పి Admission చేసి University లేదా College కి వెళ్ళిన తర్వాత ఎక్కువ కట్టవలసి రావటం, అవాస్తవ సమాచారము మరియు సలహాలు ఇచ్చే కొంతమంది Agent ల నుండి జాగ్రత్త పడవలసిన అవసరం ఎంతైన ఉంది. డబ్బు కట్టి కూడా చివరికి Admission పొందని వారు వందాలది విద్యార్థులు ప్రతి సంవత్సరం మోసపోతూ, డబ్బు మరియు విద్యా సంవత్సరాన్ని కోల్పోతున్నారు. దయచేసి మంచి Reputation తో పాటు అనుభవం ఉన్న Consultancy లను మాత్రమే సంప్రదించిగలరు.

## MANADESHAM EDUCATIONAL SERVICES PVT. LTD., BSc Agriculture నిమిత్తము ఏ కాలేజీ, అలాగే ఏ రాష్ట్రము వెళ్ళటానికి సలహాయిస్తుంది?

గత 18 సంవత్సరాలుగా మనదేశం సంస్థ దాదాపు 6000 పైగా విద్యార్థులను వివిధ కాలేజీలలో వివిధ రాష్ట్రాలకు చదువు నిమిత్తం పంపటం జరిగింది . విద్యార్థుల నుండి లభించిన Feedback మరియు మాకు లభించిన అనుభవము, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు సలహాలు ఇవ్వటం జరుగుతుంది. మేము Guidance అందించే Agricultural Colleges పేర్లు మరియు ఫీజు వివరాలు మీకు మరొక Brochure ద్వారా అందిస్తున్నాము. ఏ చిన్న సందేహము ఉన్నా, మా కార్యాలయములందు సంప్రదించి, మీకు అవసరమున్న ప్రతి అంశమును చర్చించి సరైన నిర్ణయము తీసుకోండి. ఆ నిర్ణయమే మీ జీవితాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపిస్తుంది. మీ లక్ష్య సాధనకు మేము అన్ని విధాలుగా సహకరిస్తాము.


FIND OUT THE COURSES

THAT SUITS YOU

**ATHENA**
OVERSEAS

**MBBS IN ABROAD**

**BBA / MBA / PGDM**

**GLOBAL MBA / MS**

**(USA / UK / CANADA / AUSTRALIA / EU)**

- Veterinary Sciences
- Homeopathy (BHMS)
- BSc Agriculture
- MSc Agriculture
- Ayurvedic (BAMS)
- Dental (BDS)
- BSc Fisheries
- Forensic Science
- BSc Horticulture
- B.Pharmacy
- Bio Technology
- Food Technology




**Head Office :**

Flat # A1, 2nd Floor, Eureka Court Complex,
Opp. RS Brothers, Ameerpet,
Hyderabad, Telangana. 500 073.

**Corporate Office:**

Plot No. 78, Kavuri Hills, Madhapur,
Hyderabad, Telangana. 500 033.

Regional Offices :

Visakhapatnam | Rajahmundry | Vijayawada | Guntur | Kurnool | Khammam.

**7219 059 513** **9121 222 333** **www.manadesham.com**